# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 27 ఆగస్టు, 2026 | పేజీలు : 08


## అర్బన్ పార్క్‌లో ఘనంగా వన మహోత్సవం



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లి సమీ ప రాజీవ్ రహదారి పక్కన అర్బన్ పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని అటవీశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, టిపిసిసిజనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీనుబాబులు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం కోసం మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చని రామగుండం నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### వేదికపై వెలుగు.. 'చిందు'
## బతుకులో ఇంకా చీకటే !



**ప్రజాపక్షం / మంచిర్యాల :** తెలంగాణ నేల సంస్కృతికి, జానపద సృజనకు నిలువెత్తు రూపం చిందు యక్షగానం. నృత్యం, సంగీతం, సంభాషణ, వేషధారణ, అభినయాల మేళవింపుతో సాగే ఈ కళ ఒకప్పుడు పల్లె రాత్రులను కట్టిపడేసింది. పురాణ గాథలను సామాన్యుల ముంగిటకు చేర్చడంతో పాటు సామాజిక సమస్యలపై చైతన్యం కలిగించిన ప్రజా మాధ్యమంగా నిలిచింది. కానీ కాలం మారింది. ఆధునిక వినోద మాధ్యమాల ప్రభావం పెరగడంతో చిందు ప్రదర్శనలకు ఆదరణ తగ్గుతోంది. వేదికలపై కళ వెలుగులు విరజిమ్ముతున్నా.. ఆ వెలుగుల వెనుక కళాకారుల జీవితాలు మాత్రం చీకటిలోనే మిగులుతున్నాయి. ఒకప్పుడు చిందు ప్రదర్శన అంటే పల్లెల్లో పండుగ వాతావరణం. రాత్రంతా సాగే ప్రదర్శనలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చేవారు. ఒక రాత్రి వేదికపై కళను ప్రదర్శించిన కళాకారుడు.. మరుసటి రోజే కుటుంబ పోషణ కోసం వ్యవసాయ కూలీ పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. చిందు కళకు ఐదు దశాబ్దాలకు పైగా సేవ చేస్తూ 19 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చిన గడ్డం సమ్మయ్యకు 2024లో పద్మశ్రీ పురస్కారం లభించింది. ఇది చిందు కళకు దక్కిన అరుదైన గౌరవం. అయితే ఒక కళాకారుడికి దక్కిన పురస్కారం మొత్తం కళారూపానికి మనుగడ కల్పించదు. వేదికపై ప్రతిభను గుర్తించి సత్కరించడం ఎంత ముఖ్యమో.. ఆ కళను నమ్ముకున్న కళాకారుడి జీవితానికి భరోసా కల్పించడం అంతకంటే ముఖ్యం. ప్రభుత్వం నిర్వహించే ఒక్కో ప్రదర్శనకు రూ.10 వేల పారితోషికం, రూ.5 వేల రవాణా ఖర్చులు అందుతున్నప్పటికీ.. 12 మందితో కూడిన బృందానికి అవి ఏమాత్రం సరిపోవడం లేదు. మేకప్, వేషధారణ, వాద్య పరికరాలు, ప్రయాణ ఖర్చులు వంటి వాటిని భరించిన తర్వాత ఒక్కో కళాకారుడి చేతికి మిగిలేది నామమాత్రమే. సాంస్కృతిక కార్యక్రమాల్లో శాలువాలు కప్పి సన్మానించడం కళాకారుడికి గౌరవాన్ని ఇవ్వొచ్చు. కానీ ఆ గౌరవం అతని ఇంటి పొయ్యిని వెలిగించదు. చప్పట్లు కడుపు నింపవు. ప్రశంసలు భవిష్యత్తుకు భరోసా ఇవ్వవు.

6లో

## కాగజ్‌నగర్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని కాగజ్‌నగర్ పట్టణంలో ముస్లింలు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం అడక్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ (జులూస్) చేపట్టారు. మసీదు ఇమామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ దస్తగిరి, మత పెద్దలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ శోభాయాత్ర జామియా మసీదు నుంచి ప్రారంభమై రైల్వేస్టేషన్, పాత మధు హాస్పిటల్, రాజీవ్ గాంధీ చౌరస్తా, అంబేడ్కర్ చౌరస్తా, లారీ చౌరస్తా, ఎన్‌టిఆర్ చౌరస్తా, బస్టాండ్, ఓల్డ్ కాలనీ, సర్ సిల్క్ మీదుగా తిరిగి మసీదు వరకు సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలతో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ చౌరస్తాలో బిఆర్ఎస్, బిఎస్‌పి, కాంగ్రెస్ పార్టీలు, వివిధ ప్రజా



సంఘాల ప్రతినిధులు ర్యాలీలో పాల్గొన్న వారికి స్వీట్లు, పండ్లు, పానీయాలు పంపిణీ చేశారు. డిఎస్‌పి వహీద్ ఉద్దీన్ పర్యవేక్షణలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రవక్త చూపిన శాంతి, సోదరభావ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిలాద్ ఉన్ నబీ అడక్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, సెక్రటరీ సయ్యద్ హాజీ, కమిటీ సభ్యులు, మత పెద్దలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కోడెల సంరక్షణలో నిర్లక్ష్యానికి తావులేదు

### గోశాలను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం /వేములవాడ :** వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు సమర్పించే కోడెలు, ఆవుల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఇటీవల గోశాలలో ఐదు కోడెలు మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించామని, మానవ తప్పిదం లేదా అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కొత్తగా వచ్చే కోడెలను 15 రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచి, వయసు ఆధారంగా గ్రేడింగ్ చేయడంతో పాటు చిన్న, పెద్ద కోడెలను వేర్వేరుగా సంరక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో పరిశుభ్రత, పశుగ్రాసం, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వేములవాడలో ఆధునిక సౌకర్యాలతో నూతన గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థలం సేకరించి, క్యాబినెట్ ఆమోదం పొందినట్లు తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించి నూతన గోశాలను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.భక్తుల విశ్వాసం, మనోభావాలను గౌరవిస్తూ రాజన్నకు సమర్పించే ప్రతి కోడెను బాధ్యతగా సంరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కోఆప్షన్ సభ్యులు కట్కూరు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల కొమురయ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆత్మ గౌరవ పోరాటంలో 'గురువు'
## పాఠశాలలా.. బందీఖానాలా..?

గురువుల పాలిట శాపంగా మారుతున్న కాఠిన్యం
ఆత్మగౌరవం కోల్పోతున్న 'గురువు' ఆవేదన..



**ప్రజాపక్షం/ఎడపల్లి:** తరగతి గదిలో క్రమశిక్షణ నేర్పడమే ఉపాధ్యాయుడు చేసిన నేరమా..? విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెట్టాలనే గురువు ఆకాంక్ష నేడు వారి పాలిట శాపంగా మారుతోంది. కరోనా తదనంతర పరిణామాల్లో విద్యార్థుల ప్రవర్తనలో వచ్చిన మార్పులు, స్మార్ట్‌ఫోన్ల విపరీతమైన వాడకం విద్యావ్యవస్థ మూలాలనే కదిలిస్తున్నాయి. నిత్యం ఫోన్లలో కాలక్షేపం చేస్తూ, చెడు వ్యసనాలకు అలవాటు పడి, చిన్న విషయాలకే సహనం కోల్పోతున్న నేటి తరం ప్రవర్తన సమాజాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్న పరిస్థితులపై "ప్రజాపక్షం" దిన పత్రిక ప్రత్యేక కథనం.

విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో ఉన్నతమైన స్థానంలో నిలబెట్టాలనే తపనతో గురువులు చూపే చిన్నపాటి కాఠిన్యమే నేడు వారి పాలిట శాపంగా మారుతోంది. కరోనా మహమ్మారి తదనంతర పరిణామాల్లో విద్యా వ్యవస్థ స్వరూపమే మారిపోయింది. సాంకేతిక పేరిట పిల్లల చేతుల్లోకి వచ్చిన స్మార్ట్‌ఫోన్లు, విపరీతమైన( చెడు) అలవాట్లు నేడు విద్యా ప్రమాణాలను దిగజార్చడమే కాకుండా, విద్యార్థుల మానసిక సమసతుల్యతను దెబ్బతీస్తున్నాయి. నిత్యం ఫోన్లకే పరిమితమవుతూ, చిన్నపాటి విషయాలకే ఈర్ష్య, ఆవేశం ప్రదర్శిస్తున్న నేటి తరం ప్రవర్తన సమాజాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. అంతేగాకుండా ప్రభుత్వాల కొన్ని ఆంక్షల కారణంగా ఉపాధ్యాయులు కొట్టుమిట్టాడుతున్నారు.

### "నాన్నా! మీరు స్కూల్లో పనిచేస్తున్నా.. జైలులోనా..?

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక ఉపాధ్యాయుడి ఆవేదన పూరిత కథనం నేటి సమాజపు చేదు నిజాలకు అద్దం పడుతోంది. సమాయానికి వేతనం అందుతున్నప్పటికీ, రోజువారీ అవమానాలు భరించలేక హెడ్‌మాస్టర్ రాజీనామా పత్రం ఉంచే పరిస్థితిలో ఉపాధ్యాయుల ఆత్మఘోష ఇది. ప్రతి చిన్న విషయానికి తన ఉద్దేశాన్ని నిరూపించుకోవాల్సి రావడం, తల్లిదండ్రులు విద్యార్థుల ముందే టీచర్లకు హెచ్చరికలు జారీ చేయడం వంట వాతావరణంలో బోధన ఎలా సాధ్యమవుతుంది..? తన చిన్న కుమారుడు అడిగి ఒక ప్రశ్న "నాన్నా! మీరు స్కూల్లో పాఠాలు చెప్తున్నారా..? లేక జైలులో పనిచేస్తున్నారా..? ఆ గురువు గొంతును పూడ్చి వేసింది. మనిషి పేదరికాన్ని భరించగలడు, తక్కువ జీతాన్ని భరించగలడు.. కానీ అనునిత్యం ఆత్మ గౌరవం దెబ్బతింటుంటే లోపలి నుంచి విరిగిపోతాడు. ఉపాధ్యాయుడికి కేవలం వేతనం మాత్రమే కాదు, సమాజం ఇచ్చే గౌరవం, విశ్వాసం, మర్యాద అత్యంత అవసరం.

దిగజారుతున్న నైతిక విలువలుమౌనంలో తల్లిదండ్రుల ఆవేదన...

రోడ్డుపై ఒక విద్యార్థి అల్లరి చేసినా లేదా బాధ్యతారహిత్యంగా ప్రవర్తించినా.. "నీకు పాఠశాలలో ఇదే నేర్పారా..? నీ తల్లిదండ్రులు ఎవరు..? అని సమాజం నిలదీస్తుంది. కానీ, అటువంటి ప్రశ్న ఎదురైనప్పుడు కూడా నేటి విద్యార్థుల్లో కనీస పశ్చాత్తాపం కరువవుతోంది. తమ ప్రవర్తన వల్ల కన్న వారి శ్రమ, నేర్పిన గురువుల ప్రతిష్ట మసిబారుతోందన్న స్పృహ లోపిస్తుంది. పిల్లలకు కావాల్సిన సదుపాయాలు సమకూర్చడమే కాకుండా, వారి మానసిక ధోరణిని, ప్రవర్తనను నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది.

భావి భారత పౌరులకు నవసమాజ మార్గదర్శనం..

సాంకేతికతకు బానిసలు కాకుండా స్మార్ట్‌ఫోన్ జ్ఞానాన్ని పెంచే సాధనం మాత్రమే. నిత్యం ఫోన్లలో కాలక్షేపం చేస్తూ మానసిక ఆరోగ్యాన్ని, అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకోకండి, క్రమశిక్షణే విజయసోపానంగా గురువులు ప్రదర్శించే కఠినత్వం వెనుక మీపై ఉన్న ప్రేమ, ఉజ్వల భవిష్యత్తును అందించాలనే ఆరాటమే దాగి ఉన్నాయి. సమాజంలో మీ ప్రవర్తన మీ కుటుంబానికి, విద్యా సంస్థకు గుర్తింపు తెస్తుందనే విషయాన్ని సదా గుర్తించుకొని, ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

గురుదేవోభవగా భావించడం, ఉపాధ్యాయులను గౌరవించడం.. అంటే మన సంస్కారాన్ని కాపాడుకోవడమే. ఉపాధ్యాయులు కేవలం పుస్తకాల్లోని పాఠాలు మాత్రమే బోధించరు.. తరాల నడవడికను తీర్చిదిద్దుతారు. ఉపాధ్యాయుడికి లభించే గౌరవమే ఈ దేశ భవిష్యత్తుకు బలమైన పునాది. విద్యా వ్యవస్థను, గురువు మహోన్నత స్థానాన్ని కాపాడుకోవడానికి సమాజం, తల్లిదండ్రులు, విద్యార్థులు పునరంకితం కావాల్సిన అత్యవసర సమయం ఇది...

# మాజీ జెడ్‌పిటిసి సినాగినేనికి తీవ్ర అస్వస్థత

హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స



ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల మాజీ జెడ్‌పిటిసిసినాగినేని జగన్‌మోహన్‌రావు తీవ్ర అస్వస్థతకు గుర య్యారు.గుండె సంబంధిత సమస్యలు తలెత్త డంతో ఆయనను హైదరాబాద్ బంజారాహిల్స్ లోని అపో లో ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఆయన అక్కడ చికి త్స పొందుతున్నారు.ఇటీవల ఆయనకు కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో వైద్యులు పలు పరీక్షలు నిర్వహించారు.పరీక్షల అనంతరం ఆయన గుండెకు స్టెంట్ వేయాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచించినట్లు తెలిసింది. జగన్‌మోహన్‌రావు ఆరోగ్య పరిస్థితిపై ముత్తారం మండల ప్రజలు,ఆయన అభిమానులు, అనుచరులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

**మంత్రి శ్రీధర్‌బాబు ఆరా :** మాజీ జెడ్‌పిటిసి జగన్‌మోహన్‌రావు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెంటనే స్పందించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై మంత్రి ఆరా తీశారు.అపోలో ఆసుపత్రి వైద్యులతో ఫోన్ లో మాట్లాడి,అందుతున్నచికిత్స వివరాలను తెలుసుకున్నారు.ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

# మంచరామిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాపక్షం/సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలంలోని మంచరామి గ్రామంలో ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు పాల్గొని ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిసి జెఎసి చైర్మన్

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన దూడం సరస్వతి–శ్రీనివాస్ దంపతుల ఆహ్వానం అనిల్ కుమార్ – సాయిజ్యోతి వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకురాలు,పెద్దపల్లి బిసిజెఎసి చైర్మన్ దాసరి ఉష పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22 న సుల్తానాబాద్‌లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్ దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐటి ఫౌండేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థి గుండ అనురాగ్ లాంగ్‌జంప్(అండర్18)లో ప్రథమ స్థానం గెలుపొందారు. ఈనెల 27న హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో అనురాగ్ పాల్గొంటున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్ , ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్‌లు అనురాగ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# ఎస్ఎస్ ఈవెంట్స్ షాప్ ప్రారంభించిన సర్పంచ్



ప్రజాపక్షం / జమ్మికుంట : జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ ఆవరణలో అంబాల వంశీ, గంగారపు వేణు ఆధ్వర్యంలో ఎస్ఎస్ ఈవెంట్స్ డిజే సౌండ్స్, డెకరేషన్స్ అండ్ టెంట్‌హౌజ్ షాపును బుధవారం మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ డా. అంబాల ప్రభాకర్, బిఎస్‌పిసీనియర్ నాయకులు మారపల్లి మొగిలయ్య, జర్నలిస్టు అంబాల శ్రీరామ్, వార్డు సభ్యులు గంగారపు సాయిరామ్, బోనగాని సురేష్, మాజీ ఉప సర్పంచ్ పోషిణి సత్యం, పోషాలు, గంగారపు ఐలయ్య, అప్పాలు శ్రీధర్ పాల్గొన్నారు.

# గోదావరిపై కరకట్ట నిర్మాణానికై వినతి

ప్రజాపక్షం/గోదావరిఖని : సుందిళ్ల బ్యారేజీ నుంచి రామగుండం వరకు 5 కిలోమీటర్ల మేర కరకట్ట నిర్మించాలని కోరుతూ రామగుండం తహసీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందజేసినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు. గోదావరినది వరద ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరినట్లు తెలిపారు. ప్రతిఏటా వర్షాలకు మేడిపల్లి, మల్కాపురం, సప్తగిరికాలనీ, ఉదయ్‌నగర్ తదితర లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురవుతున్నాయన్నారు. కరకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించామని చెబుతున్నారేగానీ ఆచరణలో మాత్రం పరిష్కారం కావడంలేదన్నారు. వెంటనే నిధులు మంజూరు చేయించడంతోపాటు భూసేకరణ పనులు చేపట్టాలని, వరద ముంపు సమస్య పరిష్కారం కావడంతో పాటు ఈ ప్రాంతమంతా పర్యాటకరంగంగా అభివృద్ధి జరుగుతుందని, ఈ దిశగా కార్యచరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు దినేష్ తెలిపారు.

# తొలగించిన వైద్య సిబ్బందిని తీసుకోవాలి!



ప్రజాపక్షం/గోదావరిఖని : కోవిడ్ సమయంలో సింగరేణి ఆర్‌జి1 ఏరియా హాస్పటల్‌లో ఎఎన్ఎం, జీఎన్ఎం స్టాఫ్ నర్సులు, ఆయాలు, వా ర్డు బాయ్‌లుగా సేవలందించి తొలగించబడిన వారిని తిరిగి తీసుకోవాలని కోరుతూ తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ సింగరేణి ఏరియా ఆస్పత్రి ఏసీఎంవో ప్రసన్నకుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం హాస్పటల్‌కు రిఫరల్ కేసులు పెరిగి సిబ్బంది కొరత ఉందని, రొటేషన్‌లో పనిచేస్తున్న వారితోపాటు తొలగించబడిన వారికి రెగ్యులర్ డ్యూటీలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు ప్రణయ, శ్రావణ్య, రమ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ అసోసియేషన్‌కు నావంతు కృషి చేస్తా

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

ప్రజాపక్షం/జమ్మికుంట:పట్టణంలోని శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధి కోసం నావంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన అధ్యక్షులు జూపాక శ్రీనివాస చారితోపాటు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన అసోసియేషన్ చాలా పెద్దదని నాకు తెలిసి ఇంత బలమైన అసోసియేషన్ ఎక్కడా లేదని అన్నారు. జమ్మికుంట పట్టణంలో నివసిస్తున్న ఒక పౌరునిగా ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో కానీ వెల్ఫేర్ అసోసియేషన్ పరంగా పెన్షన్లు, ఇండ్లు, రోడ్లు ఏ అవసరమున్నా నాకు తెలిపితే తప్పకుండా మీకు తోడ్పాటునందిస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులు తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు చారి, సంపత్ చారి, కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

ప్రజాపక్షం/పెద్దపల్లి : ముస్లిం ల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త (సల్లేవా సల్లం) పుట్టినరోజు వేడుకలను పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గత రెండు రోజులుగా ఎంబి గార్డెన్లో మర్కాజ్ మిలాత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.అనంతరం బుధవారం రోజున మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి జామా మసీదు నుండి జండా చౌరస్తా, కమాన్, అయ్యప్ప టెంపుల్, బస్టాండ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జామా మసీదు మౌలానా మహమ్మద్ అజీముద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రపంచశాంతికి ఉపయోగపడ్డాయని,నేటి యువత చెడు అలవాట్లకు లోను కాకుండా, మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడచి, కన్న తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మర్కాజ్ మిలాద్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు,అధిక సంఖ్యలో యువకులు,చిన్నపిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలందిస్తాం: చైర్మన్

ప్రజాపక్షం / రామడుగు: మండలంలోని రైతులకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు తదితర వ్యవసాయ ఇన్‌పుట్స్ సంస్థలో అందుబాటులో ఉంచుతూ వారికి మెరుగైన సేవలందిస్తామని రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ గంట్ల రవీందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం తిరుమలాపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెండ్ 2వ వార్షిక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సంస్థ చైర్మన్ గంట్ల రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించగా గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీలపై సమీక్ష భవిష్యత్ కార్యచరణ గురించి విస్తృతంగా చర్చించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రైతులందరూ తమకు అవసరమైన ఇన్‌పుట్స్‌ను సంస్థ ద్వారానే కొనుగోలు చేసి సంస్థ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించాలని, రాబోయే రోజుల్లో సంస్థలో సభ్యత్వాలు మరింత పెరగాలని అందుకు రైతులందరూ సహకరించాలని కోరారు. సంస్థ ద్వారా వచ్చే లాభాలు సంస్థ సభ్యులైన రైతుల వాటాలేనని సంస్థ అభివృద్ధి చెందితే దాని ప్రయోజనాలు కూడా రైతులకే అందుతాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంస్థ సీఈవో సిరికొండ రాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాంబాబు, రామడుగు సర్పంచ్ ఎం.డి.మోయిజ్, చిప్పకుర్తి సర్పంచ్ మధుకర్ రెడ్డి, ఐఎఫ్ఎఫ్‌సిఓ జిల్లా మేనేజర్లు ఆశీశ్ రెడ్డి, శ్రీధర్, సంస్థ డైరెక్టర్లు కిషన్ చందర్, పొన్నం సత్యనారాయణ, ఎలగందుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్‌పిలో నూతన ఫీడర్లు ప్రారంభం

ప్రజాపక్షం/గోదావరిఖని : సింగరేణి రామగుండం ఏరియా1 జిడికె 1 సిహెచ్‌పిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎనర్గో ఫ్లో ఫీడర్లను జీఎం డి.లలిత్‌కుమార్, జీఎం(ఇఅండ్ఎం) ఎన్వి.రామమూర్తిలు ప్రారంభించారు. ఈ ఫీడర్ల వినియోగంతో రాక్ లోడింగ్ సమయం తగ్గి డెమరేజ్ ఛార్జీలు తగ్గుతాయని, నూతన సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌పి హెచ్‌వోడీ పైడేశ్వర్, గుర్తింపు సంఘం నేత మద్దె ఎల్లయ్య, ఎజీఎం కాశీ విశ్వేశ్వరరావు, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్‌వన్నీ కుట్రలే

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

ప్రజాపక్షం/రామగిరి : ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్‌గా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ చేసినవన్నీ కుట్రలేనని తేటతెల్లమైందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. బుధవారం మంథని మండలం సిరిపురం గ్రామంలోని సుందిళ్ల బరాజ్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షి ణీ తోకలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నైపుణ్యతపై కాంగ్రెస్ పార్టీ మూడు సంవత్సరాలుగా చేసిన కుట్రలను వాటర్ పవర్ సెంట్రల్ రీసెర్చ్ స్టేషన్, ఎన్‌డీఎస్ఏ బృందం పటాపంచలు చేస్తూ హైకోర్టుకు నివేదికలు అందించిందని ఆయన తెలిపారు.కాళేశ్వరంపై చేసిన ఆరోపణలు ఏవీ నిజం కాదని నిర్ధారణ అయిందన్నారు. అతి పెద్ద ప్రాజెక్టును నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తే రేవంత్‌రెడ్డి నిర్వీర్యం చేయాలని చూస్తుంటే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తుతూ చూస్తు ఉండిపోయాడని ఆయన విమర్శించారు.తండ్రి కొడుకులు ఈ నియోజకవర్గంలో అనేక ఏండ్లు పాలించి ఒక్క చెక్ డ్యాం, ఒక్క బ్రిడ్జి కట్టలేదని,అదే కేసీఆర్ హయాంలో తాను ఎమ్మెల్యే ఉన్న సమయంలో బొక్కలవాగుపై చెక్‌డ్యాంలు, గోదావరిపై బ్రిడ్జిలు నిర్మించామని గుర్తు చేశారు. 150కిలో మీటర్ల విస్తీర్ణంలో నిండుకుండలా సముద్రాన్ని తలపించేలా ఉన్న గోదావరినదిని రేవంత్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌లు నిర్వీర్యం చేయాలని ఎడారిని తలపించేలా చేశారని ఆయన అన్నారు. ఇప్పటి వరకు దోచుకున్న కాడికి సరిపోతదని,వేల కోట్లు దోచుకున్నారని ఇప్పటికే జోరుగా ప్రచారం జరుగుతోందని, ఇప్పటికైనా దుద్దిళ్ల శ్రీధర్ కళ్లు తెరవాలన్నారు. ఆనాడు ప్రాజెక్టు ద్వారా మత్స్య సంపద పెరిగిందని,గ్రౌండ్ వాటర్ పెరిగి సాగు విస్తీర్ణం కూడా పెరిగిందని ఆయన వివరించారు.ఒకప్పుడు బతుకు దెరువు కోసం దుబాయ్‌లాంటి దేశాలకు వలసపోయిన బెస్తపల్లి వాసులు ప్రాజెక్టు నిర్మాణంతో మత్స్య సంపద పెరిగి ఇక్కడికే వచ్చారని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బరాజ్‌లో నీటిని నిల్వ చేయకపోవడంతో ఉపాధి లేక వలసబాట పట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో నీళ్లు నిలిపే అంశం ప్రభుత్వం మీద ఉందని దాన్ని మేం వ్యతిరేకిస్తలేమని సెంటర్ వాటర్ రిసెర్చ్ స్టేషన్, ఎన్‌డిఎస్ఏ బృందం చెప్తున్నా కానీ సుందిళ్ల బ్యారేజీకి ఏమీ కాకున్నా నీళ్లు ఆపకుండా నిర్వీర్యం చేయాలని మంథని ఎమ్మెల్యే చూశాడని అర్థం అవుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇంకా ప్రజలపై మమకారం పెరుగడంలేదన్నారు. కేవలం ఢిల్లీకి మూటలు మోసుకుపోవడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించడం లేదని ఆయన విమర్శించారు. కెసిఆర్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రయోజనాలు, ప్రతి వర్గం కోసం పని చేశారని, అందుకే మంచి ఫలితాలు వచ్చాయని గుర్తించాలన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం బరాజ్‌ల గేట్లు మూసి నీళ్లు ఆపాలని, లేనిపక్షంలో ప్రజలే నీళ్లు ఆపుకునే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు.



## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రెండవ విడత శిక్షణ

ప్రజాపక్షం /ముస్తాబాద్ : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రెండవ విడత ప్రక్రియలో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి బి ఎల్ ఏ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి ఫక్రుద్దీన్ హాజరై బి ఎల్ ఏ లకు దిశానిర్దేశం చేశారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బి ఎల్ ఎల పాత్ర, ఓటర్ల జాబితా సవరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపోహలను తొలగిస్తూ పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో చేయాల్సిన పనులపై వారు వివరంగా శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు దుగ్గుల రాజు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఆవశ్యకతను వివరిస్తూ, ప్రతి బూత్ లో పార్టీని బలోపేతం చేసే దిశగా బి ఎల్ ఏ లు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, పాల్గొన్నారు.

## పాలసీ చేసిన 10 రోజులకే క్లెయిమ్ చేసిన ఎల్ఐసి

ప్రజాపక్షం/జమ్మికుంట: ఇటీవల ధర్మారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ సలీం ప్రమాదవశాత్తు మరణించగా అతని పేరున చేసిన ఎల్ఐసి జీవన్ లాబ్ పాలసీ చేసిన పది రోజులకే ప్రమాదం జరగడంతో క్లెయిమ్ చేసి రూ.2 లక్షల ప్రమాద భీమా చెక్కును బుధవారం డివో పొనుగంటి రాజు ఆధ్వర్యంలో సలీం భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ఎల్ఐసీ అంటే నమ్మకం అని అది మరోసారి నిరూపించుకున్న సంఘటనగా దీనిని చెప్పుకోవచ్చని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఎల్ఐసీ పాలసీ చేసి మీ యొక్క కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసిఏజెంట్ సఫియా భానుపాల్గొన్నారు.

## అడవిశ్రీరాంపూర్‌లో కోతుల బెడద

### శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తుల విజ్ఞప్తి

ప్రజాపక్షం/ముత్తారం : గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్



గ్రామంలో కోతులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నిత్యం ఇళ్లలోకి చొరబడుతూ ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని ప్రాంతాల్లో కోతులు ప్రజలపై దాడులకు పాల్పడుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి.కోతుల భయంతో ముఖ్యంగా పిల్లలు, మహిళలు,వృద్ధులు ఇళ్ల నుండి బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అటవీశాఖ,స్థానిక అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కోతులను సురక్షితంగా తరలించడంతో పాటు ,ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఓపెన్ జిమ్‌లో ఐటమ్స్ మాయం?నిర్వహణపై అనుమానాలు

### అధికారుల నిర్లక్ష్యమే కారణమా?



ప్రజాపక్షం /రాయికల్ : పట్టణంలోని 7వ వార్డు లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లోని కొన్ని పరికరాలు మాయమైనట్లు సమాచారం. ఓపెన్ జిమ్ నిర్వహణ,పరికరాల సంరక్షణపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సి ఉన్నప్పటికీ,అలాంటి చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన పరికరాలు భద్రంగా ఉన్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మాయమైన ఐటమ్స్ పై అధికారులు వెంటనే విచారణ చేపట్టి, ఘటనకు కారణమైన పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఓపెన్ జిమ్‌లో పరికరం మాయమైన ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.పరికరాలు నిజంగా మాయమైందా? లేక నిర్వహణలో భాగంగా తొలగించారా?లేక కాంట్రాక్టర్ కు బిల్లులు రాక తీసుకెళ్ళారా? అనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

**పరికరాలకు బిల్ పాస్ చేయలేదు..?** ఇట్టి విషయం పై సంబంధిత అధికారి ని ప్రజాపక్షం వివరణ కోరగా ఇట్టి ఐటమ్స్ పై మేము ఇంకా బిల్లింగ్ చేయలేదు. బిల్లింగ్ చేసే వరకు కాంట్రాక్టర్ కి బిల్ పాస్ కాదని,సీసీ రోడ్ కొరకు కాంట్రాక్టర్ కు సిమెంట్ అందించిన షాప్ యజమాని తీసుకెళ్లాడని త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం



ప్రజాపక్షం/గొల్లపల్లి: జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఇస్రాజ్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు పురాణం సాయి లతిక,మద్దెల లక్ష్మి శ్రీశైదేవరాజం లు నూతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని బుధవారం రోజున గృహప్రవేశ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,గొల్లపల్లి ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు అభినందనలు తెలియజేశారు .కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమవు తోందన్నారు.గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందేల కృషి చేస్తున్నామని తెలిపారు .అనంతరం ఇందిరమ్మ లబ్దిదారులు మాట్లాడుతూ ,ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో తమ సొంత ఇంటి కల సహకారం అయిందని సంతోషం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపల్లి సర్పంచ్ బుర్ర సుధారాణి భూమయ్య గౌడ్,మాజీ సర్పంచ్లు రేవెల్ల సత్యనారాయణ గౌడ్,చిర్ర గంగాధర్,మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్,పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి




ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు అసెంబ్లీ, జిల్లా, మండల స్థాయి కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి మిట్టపల్లి వెంకటేష్ సూచించారు. బుధవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు క్యాంపు కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలు, పార్టీ బలోపేతంపై సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండాలని వెంకటేష్ పిలుపునిచ్చారు.ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు.జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్ ముదిరాజ్, మంథని అసెంబ్లీ అధ్యక్షుడు చీమల సందీప్, రాష్ట్ర కార్యదర్శి మధుకర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రౌతు మనోజ్‌కుమార్, గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎంచర్ల తిరుమలేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆయుబ్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు, సిరిసెటి రాహుల్, ఒర్రె అజయ్ యాదవ్, దేవేందర్‌రెడ్డి, నాయకులు అరగొండ రాజ్‌కుమార్,వెలిశాల రాకేష్,రాకేష్ యాదవ్,గుర్రాల వాసు, అజయ్,పల్లెపు పూర్ణ, చొప్పరి కుమార్, గూడెపు సూర్యకిరణ్, అర్నకొండ సాగర్, పిల్లల వెంకటేష్,ఆకుల మనోజ్, గుర్రం అజయ్‌గౌడ్, ఉప్పెం వినయ్‌కుమార్, కొరుకంటి హరికిషన్,మ్యాదగోని నవీన్,మోటం రాజశేఖర్,మెరుగు అరుణ్‌కృష్ణ, మహమ్మద్ కాశిఫ్,షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక పెద్దపల్లి

### మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో జ్యూస్ పంపిణీ



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్: జష్నే ఈ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో మైనార్టీలు నిర్వహించిన ర్యాలీ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం జ్యూస్ బాటిళ్లను పంపిణీ చేశారు.కార్యక్రమానికి 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. హిందూ,ముస్లిం సోదరులంతా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవిస్తున్నారని తెలిపారు. పట్టణంలో కొనసాగుతున్న ఈ ఐకమత్యం,సోదరభావం ఇలాగే కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్ బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్,మెహరాజ్,కొలిపాక కృష్ణ, షఫీ,కుక్క అశోక్,నూనె వెంకటేష్,వేల్పుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా మిలాద్ ఉన్ నబి పండుగ

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని, హిందూ, ముస్లిం సోదరులు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ అన్ని పండుగలను పరస్పర సహకారంతో, సోదరభావంతో నిర్వహించుకోవడం అభినందనీయమని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన మిలాద్–ఉన్–నబి వేడుకలకు జిల్లా ఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కీర్ పంపిణీ చేశారు. వారికి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా మిలాద్–ఉన్–నబి పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలు శాంతియుత వాతావరణంలో జరిగాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసి ర్యాలీ సజావుగా జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టామన్నారు.

## వేములవాడలో ముస్లింల భారీ ర్యాలీ

ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో ముస్లింలు మిలాద్ ఉన్ నబీ వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. తిప్పాపూర్ వంతెన నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రెండో బైపాస్ రోడ్డు, సుభాష్‌నగర్, విశాల షాపింగ్ మాల్ మీదుగా కోరుట్ల బస్టాండ్ వరకు సాగింది. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, కరుణ, సౌభ్రాతృత్వం ప్రపంచ మానవాళికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన చూపిన సన్మార్గంలో నడుస్తూ విశ్వశాంతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రమ్ మాట్లాడుతూ.. వేములవాడ గంగా–జమునా తహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తోందని, హిందూ–ముస్లింలు ఎల్లప్పుడూ సోదరభావంతో కలిసిమెలిసి ఉంటారని అన్నారు. భవిష్యత్తులోనూ ఇదే ఐక్యమత్యాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేములవాడ డిఎస్పిశ్రీనివాసులు, పట్టణ సీఐ వీరప్రసాద్ పర్యవేక్షణలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు పీర్ మొహమ్మద్, ముస్లిం టౌన్ కమిటీ మాజీ అధ్యక్షుడు అక్రమ్ తో పాటు ముస్లిం మత పెద్దలు, మసీద్ కమిటీ అధ్యక్షుడు నవాబ్ ఖాన్, గౌస్ ఉద్దీన్, మహమ్మద్ ఖయ్యాంతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ కష్టాలు తొలగినట్టే

ప్రజాపక్షం/సుల్తానాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సుల్తానాబాద్ మండలం బొంతకుంటపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ పోలాడి శ్రీరంగారావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పోలాడి శ్రీరంగారావు మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో వేలిముద్రలు సరిగా పడకపోవడం, ఓటీపీ ద్వారా రేషన్ పొందడంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇకపై రేషన్ దుకాణాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా లబ్దిదారులు రేషన్ సరుకులు తీసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగంపల్లి సుమలత, పంచాయతీ కార్యదర్శి కొండ శ్రీధర్, కారోబార్ ఆసరి రమేష్,జిపిఏ ప్రవీణ్ కుమార్, ఏఎన్ఎం భూలక్ష్మి ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల ఆరోగ్య ప్రయోజనాలు ముఖ్యం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : గ్రామ ప్రజల ఆరోగ్య ఆర్థిక ప్రయోజనాలే ముఖ్యమని నీరుకుల్ల గ్రామ సర్పంచ్ సతీష్ కుమార్ అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల గ్రామంలో కొనసాగుతున్న బెల్ట్ షాపులను మూసివేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి తీర్మానం చేశారు. ఈ నిర్ణయం మేరకు గ్రామంలోని బెల్ట్ షాపుల నిర్వాహకులకు బెల్ట్ షాపులు నిర్వహించవద్దని నోటీసులు జారీ చేశారు. గ్రామ ప్రజల అభ్యర్థనను, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకుందని, సంబంధిత అధికారులు కూడా సహకరించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయడానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు. గ్రామంలో మంచి వాతావరణం ఏర్పడేందుకు ప్రజలు,అధికారులు సహకరించాలని సర్పంచ్ కోరారు.

## విదేశీ విద్యా పర్యటనకు ఎంపిక

ప్రజాపక్షం /రాయికల్ : రాయికల్ మండలంలోని కుమ్మరిపెల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విదేశీ విద్యా అధ్యయనానికి గాను సింగపూర్ దేశ పర్యటనకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 19 నుండి 26 వరకు జరిగే ఈ పర్యటనలో ఆ దేశంలో నిర్వహిస్తున్న ఉత్తమ బోధనా విధానాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు.ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాధికారి రాము,రాయికల్ మండల విద్యాధికారి రాఘవులు,మండల ఉపాధ్యాయులు,తదితరులు అభినందించారు.

## నేడు రాష్ట్ర ఉద్యోగుల జెఏసి ఆధ్వర్యంలో మహాధర్నా

ప్రజాపక్షం /రాయికల్ : జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆగస్టు 27న రాష్ట్ర ఉద్యోగులజెఏసిఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను ఉద్యోగులు,ఉపాధ్యాయులు, కార్మికులు,పెన్షనర్లు,గెజిటెడ్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు,కాంట్రాక్ట్, ఔట్సోర్సి ంగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో భాగంగా పి ఆర్ సి అమలు, డిఎ,సిపిఎస్ రద్దు, ఈ హెచ్ ఎస్,పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితర ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఉద్యోగులంతా ఐక్యంగా కదిలి మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సైన్స్ ల్యాబోరేటరీ ఏర్పాటుకు నిధుల మంజూరు

ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని వివి రావు పేట జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబోరేటరీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయడం సంతోషదాయకమని బిజెపి నాయకులు బైన ప్రశాంత్ అన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ల్యాబోరేటరీ ఏర్పాటుకు 26 లక్షల రూపాయల నిధులు మంజూరుకి కృషి చేసిన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ లకు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రేగుంట మల్లన్న ఆలయంలో చోరీ



ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని రేగుంట గ్రామంలోని మల్లన్న ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డా రు. మంగళవారం రాత్రి ఆలయంలో చొరబడి వర్షం హుండీ నీ పగలగొట్టి నగదు,విలువైన వస్తువులను చోరీ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. పోలీసులకు సమాచారం అందించిన వెంటనే చేరుకొని ఆరా తీస్తున్నారు.

## ప్లేట్లెట్స్ దానం చేసిన గ్రామీణ వైద్యుడు



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఓ మహిళకు ప్లేట్లెట్స్ దానం చేసి ఓ యువకుడు మానవత్వాన్ని చాటుకున్నాడు. బక్కురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి పలువురు అభినందనలు తెలిపారు.భీమారం మండలం మోత్కరావుపేట గ్రామానికి చెందిన ఎగుర్ల రాధ కొంతకాలంగా జ్వరంతో బాధపడుతుండగా పరిస్థితి విషమించడంతో జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు చేర్పించారు.ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అత్యవసరంగా ప్లేట్లెట్స్ అవసరమని సూచించారు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్‌ను సంప్రదించారు. విషయం తెలుసుకున్న నరేష్ తక్షణమే స్పందించి,ప్లేట్లెట్స్ దానం చేసేందుకు ముందుకు రావాలని పసునూర్ గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు ఈర్నాల తిరుపతిని కోరారు.తిరుపతి వెంటనే జగిత్యాలలోని ఆస్పత్రికి చేరుకుని అవసరమైన ప్లేట్లెట్స్ దానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తంలోని ప్లేట్లెట్స్ దానం చేయడంతో రోగి కుటుంబ సభ్యులకు ఎంతో ఊరట లభించింది. ఆపద సమయానికి స్పందించి ప్లేట్లెట్స్ దానం చేసిన ఈర్నాల తిరుపతిని బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్, ఆస్పత్రి సిబ్బంది,రోగి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు,పలువురు అభినందించారు.అత్యవసర పరిస్థితుల్లో రక్తం, ప్లేట్లెట్స్ అవసరమైన వారికి యువత ముందుకు వచ్చి సహాయం చేయాలని ఈ సందర్భంగా పలువురు కోరారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను మరింత పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.

# సమస్యల సాధనకు మహాధర్నా

ప్రజాపక్షం /రాయికల్ : ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 న హైదరాబాద్ లో మహా ధర్నా తలపెట్టినట్లు పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపెల్లి ఆనంద్ రావు,యాళ్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు.రాయికల్ లో బుధవారం పిఆర్టియు మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గాజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపెల్లి ఆనంద్ రావు,యాళ్ల అమర్నాథ్ రెడ్డి లు హాజరయ్యారు. పెండింగ్లో డిఏలు అందజేయాలని కోరారు .అ నంతరం పది సంవత్సరాలుగా రాయికల్ మండలంలో సంఘ బలోపేతానికి కృషి చేసిన రాపర్తి నర్సయ్య ను సన్మానించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, కుంబాల శ్రీనివాస్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేని మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం,జాదవ్ వసంత రావు రాజ్ మహమ్మద్,జగిత్యాల రూరల్ అధ్యక్షులు రాచర్ల చంద్రశేఖర్,మాజీ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, చెట్పల్లి బాపు రావు,ఉసకోల రాము,మాచర్ల మహేష్,తాటిపాముల రమేష్ పాల్గొన్నారు.

**రాయికల్ మండల కార్యవర్గం ఎన్నిక :** పిఆర్ టీయూ టిఎస్ రాయికల్ మండల అధ్యక్షులుగా అంతడుపుల గంగారాం, ప్రధాన కార్యదర్శిగా దొంతి సతీష్, అసోసియేట్ అధ్యక్షుడిగా కడకుంట్ల అభయ్ రాజ్,మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా గుండేటి తరంగిణి, ఉపాధ్యక్షులుగా చిలివేరి రమేష్,గాజుల కిరణ్,మహిళా ఉపాధ్యక్షులుగా సంగర్షి శోభ,కొక్కుల సుజాత,కార్యదర్శులుగా నాంపల్లి హరికృష్ణ,ఏలేటి ప్రతాప్,మహిళా కార్యదర్శులు గా పర్లపల్లి స్వర్ణలత ,పొన్నాల ప్రవళికలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# దేశ రక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

### ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ్ ప్రముఖ్ తిరుమల్ జీ

ప్రజాపక్షం /రాయికల్ : దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ్ ప్రముఖ్ తిరుమల్ జీ పిలుపునిచ్చారు. బుధవారం రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ నేడు భారత్ వైపు ఆసక్తిగా చూస్తున్నాయని,2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం దిశగా దేశం వేగంగా ప్రయాణిస్తోందని దేశ ఔన్నత్యం, అభివృద్ధి కోసం ప్రతి భారతీయుడు తన బాధ్యతను గుర్తించి పనిచేయాలని పిలుపునిచ్చారు. భారతీయ సమాజం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, దేశ భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఆడపిల్లలు లవ్ జిహాద్ వంటి మోసపూరిత పరిణామాల బారిన పడకుండా కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 4 వరకు ప్రతి గ్రామంలో శాఖ కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేయాలని స్వయంసేవకులకు పిలుపునిచ్చారు.ప్రతి భారతీయుడు వందేమాతరం గేయాన్ని పూర్తిగా నేర్చుకోవాలని, కుటుంబ రక్షణతో పాటు దేశ రక్షణను కూడా తన బాధ్యతగా స్వీకరించాలని అన్నారు.దేశభక్తి,క్రమశిక్షణ, సామాజిక ఐక్యతతో సమాజ నిర్మాణంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు.స్వయంసేవకులు, విద్యార్థులు,రాయికల్ పట్టణ ప్రముఖులు,పాల్గొన్నారు.

# దళిత బంధు నిధులు విడుదల చేయాలి

ప్రజాపక్షం/ధర్మపురి : రెండో విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని, చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి పేద దళిత కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించాలని దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొగిల మహేష్ డిమాండ్ చేశారు.ధర్మపురి పట్టణంలోని ఎస్‌హెచ్ గార్డెన్‌లో బుధవారం ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గ దళిత వర్గాల సభ్యులతో 'దళిత బంధు ఆత్మగౌరవ సభ' నిర్వహించారు.ఈ సందర్భంగా కొగిల మహేష్ మాట్లాడుతూ.. దళితుల ఆర్థికాభివృద్ధి, ఆత్మగౌరవం, సమాన హక్కుల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10 లక్షల ఆర్థిక సాయంతో దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఎంపికైన సుమారు 1,100 మంది లబ్ధిదారులకు ఇప్పటికీ నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వం మారి దాదాపు మూడేళ్లు కావస్తున్నా దళితుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'అంబేద్కర్ అభయ హస్తం' పథకం కింద ప్రతి పేద దళిత కుటుంబానికి రూ.12 లక్షల సాయం అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి,అన్ని నియోజకవర్గాల్లో అర్హులైన దళిత కుటుంబాలకు పథకాన్ని వర్తింపజేయాలని కోరారు.స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దళితుల సమస్యలపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నెల రోజుల్లోగా దళితుల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే నియోజకవర్గం నుంచి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ధర్మపురి నుంచే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు.అనంతరం చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పిండప్రదానం చేసి నిరసన తెలిపారు. దళితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని కొగిల మహేష్ తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు సాధన సమితి ఉపాధ్యక్షుడు భువనగిరి శ్రీనివాస్,రాష్ట్ర సలహాదారులు దర్శనాల సంజీవ, దిటి బాలనర్సు,రాష్ట్ర కార్యదర్శి ఎనగందుల మొగిలి, జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ శంకర్, సోషల్ మీడియా కోకన్వీనర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రవి కుటుంబానికి ధర్మపురి గల్ఫ్ సేవా సమితి అండ

ప్రజాపక్షం/ధర్మపురి : దుబాయ్‌లో ఈ నెల 15న మృతి చెందిన ధర్మపురి పట్టణానికి చెందిన తొట్ల రవి కుటుంబానికి ధర్మపురి గల్ఫ్ సేవా సమితి మానవతా దృక్పథంతో అండగా నిలిచింది.బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ కాలనీలోని రవి నివాసానికి వెళ్లిన సేవా సమితి సభ్యులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు. ఈ సందర్భంగా కుటుంబానికి మొత్తం రూ.1.30 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రవి మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్న నేపథ్యంలో సేవా సమితి సభ్యులు ఆయన భార్య ఐలమ్మను పరామర్శించి ధైర్యం చెప్పారు. సేవా సమితి తరపున రవి కుమార్తె పేరిట రూ.1 లక్షను బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. దీనికి సంబంధించిన బ్యాంకు ధ్రువీకరణ పత్రాన్ని వార్డు కౌన్సిలర్ మూడసుల ప్రశాంత్ ద్వారా రవి కుటుంబ సభ్యులకు అందజేశారు.అదేవిధంగా దశదిన కర్మల నిర్వహణకు అవసరమైన ఖర్చుల కోసం రూ.30 వేల నగదును కుటుంబ సభ్యులకు అందించారు.రవి కుటుంబానికి కూడా భవిష్యత్తులో అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ధర్మపురి గల్ఫ్ సేవా సమితి సభ్యులు ఆకుల రాయనర్సు, గట్ల శ్రీనివాస్, రాపర్తి గణేష్, తోట సత్యం,గడ్డం వెంకటేష్ గౌడ్,కాశెట్టి సురేష్,మామిడి రాజన్న, మామిడి వెంకటేష్,కొడిమెల నరసయ్య,కోరుట్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## హరిపురంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో అర్హులైన గ్రామస్తులకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను బుధవారం పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఈ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తోందని, గ్రామస్తులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి,వార్డు సభ్యులు చేనవేన సాయి కుమార్,రేషన్ డీలర్ చెల్కల లింగ భవాని సుధీర్ పాల్గొన్నారు.అలాగే గ్రామస్తులు యార రాజయ్య,అలువోజు రాజబాబు,తాడూరి మల్లయ్య,రమేష్,సంపతి గుర్రాల రామచంద్రం,సాయి శంకర్,తదితరులుఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ శివకుమార్

ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మైదంబండ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన సర్వారంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో మంజూరైన 5 లక్షల రూపాయల సి ఆర్ ఆర్ నిధులతో ఈ పనులను చేపట్టారు. సర్వారం పోచమ్మ టెంపుల్ నుండి మెయిన్ రోడ్డు వరకు నిర్మించనున్న ఈ సిసి రోడ్డు పనులను ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, మైదంబండ సర్పంచ్ బియ్యని శివకుమార్ కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందోనని,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగమోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి,వార్డు సభ్యులు బియ్యని రాజబాబులతో పాటు నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు దాసరి చంద్రమొగిలి గౌడ్ కవితల కుమార్తె సాహితి వివాహం సతీష్‌తో బుధవారం మంథనిలోని ఒక ఫంక్షన్ హాల్‌లో వైభవంగా జరిగింది.ఈ వివాహోత్సవ వేడుకలకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్ల బాలాజీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమార్ గౌడ్ హాజరయ్యారు.వారు నూతన వధూవరులను పుష్పగుచ్ఛాలతో అభినందించి, ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకోజు అశోక్ చారి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిఎంను కలిసిన వెంకటాపూర్ గ్రామస్తులు

**ప్రజాపక్షం/నేరడిగొండ:** తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించినందుకు వెంకటాపూర్ గ్రామస్తులు బుధవారం ఆదిలాబాద్ డీఎం పండరిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో గ్రామానికి బస్సు సదుపాయం కల్పించినందుకు ఎమ్మెల్యేకు, ఆర్టీసి డిఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా సమితిలో అబిషేకం, ప్రత్యేక పూజాలు



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఓనం పండగసందర్భంగా ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అబిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నగేష్‌శర్మ గురుస్వామి చేతుల మీదుగా గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వాములకు పంచామృతాబిషేకాలతో అబిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి ఓనం పండగ వేడుకను ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఓనం పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు పుట్టి మురళి, కార్యదర్శి మీసాల రవి, కోశాధికారి గజారెడ్డి నర్సారెడ్డి, ముఖ్య సలహాదారులు జనార్ధన్‌గౌడ్, బాలాజీ గంగామోహన్, గంట విప్లవ్, ఖాందేష్ శ్రీనివాస్, మీసాల రాజేశ్వర్, నందు పాల్గొన్నారు.

## నేడు లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజ సామాగ్రి విక్రయ వేలం

**ప్రజాపక్షం/ఎడపల్లిః** అక్టోబర్ 10న శనివారం అమావాస్య సందర్భంగా ఎడపల్లి మండలం జానకంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద గల పవిత్ర అష్టముఖి కోనేరులో స్నానాలు ఆచరించడానికి భక్తులు వేలాదిగా తరలి రానున్నారు. దీని దృష్ట్యా ఆలయం వద్ద పూజ సామాగ్రి, ప్రసాద విక్రయ వేలంతో పాటు సైకిల్ స్టాండ్ ఏర్పాటుకు వేలం పాటను నేడు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ వేణు తెలిపారు. కొబ్బరి కాయలు పూజ సామాగ్రి, నవదాన్యాలకి రూ. ఐదు వేలు, లడ్డు పులిహోరకు రూ. ఐదు వేలు, సైకిల్ స్టాండ్ పార్కింగ్ కొరకు రూ. వెయ్యి డిపాజిట్ చెల్లించాలన్నారు.

## ఎడపల్లి మండలంలో మిలాద్ ఉన్ నబీ నేపథ్యంలో ర్యాలీ

**ప్రజాపక్షం/ఎడపల్లిః** మిలాద్ ఉన్ నబీ నేపథ్యంలో బుధవారం ఎడపల్లి మండలంలో ముస్లిం మైనార్టీలు భారీ ర్యాలీ నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకొని నిర్వహించిన ర్యాలీలో ముస్లీం మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక జామమసీదుల నుంచి నాయకులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు.

## ఎఐకెఎంఎస్ రాష్ట్ర 9వ మహాసభను విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** తెలంగాణ 9వ రాష్ట్ర మహాసభలు 8, 9 సెప్టెంబర్‌లో మంచిర్యాల్ పట్టణంలో జరగనున్నాయని మహాసభకు అధిక సంఖ్యలో రైతులు, రైతు కూలీలు హాజరై విజయవంతంచేయాలని ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య కోరారు. ఎఐకెఎంఎస్ మహాసభ పోస్టర్లు కరపత్రాలు ఆర్సపల్లిలో ఆవిష్కరించినట్లు సాయిలు, భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠంపై నిలబెట్టుతుందని రైతుని వ్యవసాయంలో నిలబెట్టలేకపోతున్నారన్నారు. తీవ్ర సంక్షోభంలోకి వ్యవసాయం నెట్టబడుతుందన్న తరుణంలో ఎఐకెఎంఎస్ 9వ మహాసభను జరుపుకుంటుందన్నారు. అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం పేరున ఆ దేశ ఆహార ఉత్పత్తులను మన దేశంలోకి ఎలాంటి సుంకలు లేకుండా దిగుమతవుతుంటే దేశ సరుకులు ఎగుమతి చేస్తే విపరీతమైన సుంకాలు విధిస్తారట. ఇది మన దేశ రైతులను కుదేలు చేసే విధానాలు కష్టపడి పండించినరైతు పంటకు కనీసం మద్దతు ధర చట్టాన్ని కేంద్రంలో తేలేకపోతున్న మోడీ ప్రభుత్వం, పంటలకు వాడే అన్ని రకాల ఎరువులను పెంచేసి రైతు నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణభారం, పంట నష్టాలు, గిట్టుబాటు ధరల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపటంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రైతులకిచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు రుణభారాన్ని తగ్గించేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 8, 9న మంచిర్యాలలో జరిగే ఎఐకెఎంఎస్ రాష్ట్ర 9వ మహాసభలు కీలక వేదికగా నిలుస్తాయని ఈ సభలో రాబోయే రోజులలో రైతాంగ ఉద్యమాన్ని నిర్మించేందుకు గాను తగిన కర్తవ్యాలను ప్రణాళికను రూపొందించుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాతంత్రవాదులు పెద్దసంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలు సాయిలు, గోపాల్, లింబాద్రి, ప్రవీన్, దాసు, లక్ష్మణ్, నారాయణ, స్వామి పాల్గొన్నారు.

## నేడు అండర్ 14 బాల్ బ్యాడ్మింటన్ తుది ఎంపికలు

### బాల్ బ్యాడ్మింటన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుపతి



**ప్రజాపక్షం / రెబ్బన :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అండర్ 14 సబ్‌జూనియర్ బాలురు, బాలికల బాల్ బ్యాడ్మింటన్ తుది ఎంపికలు గురువారం సాయంత్రం 6 గంటలకు గోలేటి సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుపతి తెలిపారు. ప్రాథమికంగా ఎంపికైన వారి నుంచి 10 మంది బాలురు, 10 మంది బాలికలను ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 నుంచి 30 వరకు మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లా పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, ఒలింపిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారు. గత జూలైలో వనపర్తిలో జరిగిన సీనియర్ విభాగంలో రజత పతకం సాధించిన ఉమ్మడి జిల్లా మహిళా క్రీడాకారిణులను, అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించి ఒడిశాలోని భువనేశ్వర్ తపాలా శాఖలో ఉద్యోగం పొందిన స్థానిక క్రీడాకారిణి ఆత్రం స్వప్నను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షార్ప్ స్టార్, ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.

## సింగపూర్ ఎక్స్‌పోజర్ విజిట్‌కు జిల్లా ఉపాధ్యాయురాలు ఎంపిక

**ప్రజాపక్షం / మంచిర్యాల :** ఉపాధ్యాయుల విదేశీ అధ్యయన పర్యటన (టీచర్స్ ఎక్స్‌పోజర్ విజిట్ సింగపూర్) రెండో విడతకు మంచిర్యాల జిల్లా హాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు రాచకొండ కళ్యాణి ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 29 మంది ఉపాధ్యాయుల జాబితాను హైదరాబాద్ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విడుదల చేశారు. ఎంపికైన ఉపాధ్యాయుల బృందం సెప్టెంబర్ 19 నుంచి 26 వరకు సింగపూర్‌లో పర్యటించి, అక్కడి విద్యా విధానాలు, ఆధునిక బోధనా పద్ధతులు, పాఠశాలల నిర్వహణపై అధ్యయనం చేయనుంది.

అక్కడ పరిశీలించిన ఉత్తమ బోధనా విధానాలను జిల్లాలోని పాఠశాలల్లో సమర్థంగా అమలు చేసి విద్యా ప్రమాణాలను పెంచాలని అధికారులు సూచించారు. సింగపూర్ పర్యటనకు ఎంపికైన రాచకొండ కళ్యాణిని కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి పి. చంద్రయ్య, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## పేదలకు వైద్య సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు. మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. శిథిలావస్థకు చేరిన వివిధ వార్డులను పరిశీలించి, రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ క్షణంలో ఏ వైపు నుంచి స్లాబ్ పెచ్చులు ఊడిపడతాయోనని రోగులు, వైద్యులు, సిబ్బంది ప్రాణభయంతో గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డయాలసిస్ వార్డులో స్లాబ్‌కు మెష్ కట్టి చికిత్స అందించడం దారుణమన్నారు. సరిపడా వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో శస్త్రచికిత్సలు జరగక పేదలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని పేర్కొన్నారు. కాలేజ్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న నూతన భవనంలోకి ఆసుపత్రిని తరలించి పూర్తి స్థాయి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఆసిఫాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జామా మసీదు నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ వివేకానంద చౌక్, గాంధీ చౌక్, అంబేడ్కర్ చౌక్, ఖదీమ్ మసీదు మీదుగా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వ సందేశాన్ని అందించారని, ఆయన చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని మత పెద్దలు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, వార్డు సభ్యుడు గులాం జావిద్, ముస్లిం నాయకులు షబ్బీర్, సయ్యద్ జావిద్, శంషాద్ హుస్సేన్, సాజిద్, సయ్యద్ నిసార్, అమర్, తారీక్, ఇమ్రాన్, తాజ్, మహమ్మద్ జాఫర్ సాదిక్ హుస్సేన్, రైస్ అహ్మద్, ముబాషిర్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారిలో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/నేరడిగొండ:** మండలంలోని కుమారి గ్రామంలో హార్వెస్ట్ మినిస్ట్రీస్, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామీణ, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే సంస్థ ధ్యేయమని కోఆర్డినేటర్ శ్రీధర్ తెలిపారు. ఈ శిబిరంలో కుమారి పరిసర గ్రామాల ప్రజలకు రక్త, షుగర్, కంటి, ఎక్స్‌రే, దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. పిడుగు సునీల్, గ్రామ సర్పంచ్ గోదావరి లస్మన్న, నాయకులు రవి, రాజు యాదవ్, ఎస్టీ రమణ, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## వైభవంగా ఓనం వేడుకలు



**ప్రజాపక్షం/మావల:** బెల్లూరి అయ్యప్ప ఆలయంలో ఓనం వేడుకలు వైభవంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం ఆలయంలో జరిగిన పూజల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేరళ తరహాలోనే ఆదిలాబాద్‌లోనూ భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవడం సంతోషకరమన్నారు. జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## టిఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు



**ప్రజాపక్షం/నేరడిగొండ:** ఇచ్చోడ మండలం గేర్జం, కేశవపట్నం గ్రామాలకు చెందిన పలువురు యువకులు, మైనార్టీ నాయకులు బుధవారం మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన బాపురావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఓటరు గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/నేరడిగొండ:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా బుధవారం నిర్వహించే గ్రామ సభలను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం.ఎ.ఖలీమ్ కోరారు. ఈ సభల్లో బీఎల్‌ఓలు ముసాయిదా జాబితాను చదివి వినిపిస్తారని, మార్పులు చేర్పుల కోసం ఫారం 6,7,8లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కొత్తగా ఓటు నమోదుకు, తప్పుల దిద్దుబాటుకు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు సభల్లో అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.



## ఘనంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బుధవారం నగర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో మేయర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ భారీ కేక్‌ను కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. అనంతరం శివభక్త హనుమాన్ దేవాలయం, కోదండ రామాలయం, మహాశక్తి దేవాలయం లో మేయర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని దేవుడిని, అమ్మవారిని ప్రార్థించారు. మహాశక్తి దేవాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ జన్మదినోత్సవం సందర్భంగా తీగలగుట్టపల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, వెంకటాద్రి హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీజేపీ పశ్చిమ జోన్ ఆధ్వర్యంలో వివేకానంద చౌరస్తా వద్ద అభిమానులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మేయర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.నగర పాలక సంస్థ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 39 కిలోల భారీ కేక్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ కట్ చేశారు. పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.మేయర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు ప్రాంతాల్లో అభిమానులు, పార్టీ కార్యకర్తలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా బస్టాండ్ చౌరస్తా వద్ద దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ పాల్గొని ప్రజలకు స్వయంగా అన్నప్రసాదం అందించారు. కార్పొరేటర్లు ఏపీపీ చంద్ర, తోట అనిల్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని వీరబ్రహ్మేంద్ర వృద్ధుల ఆశ్రమంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో మేయర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింతకుంట శాంతినగర్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

## మంతెన జగన్‌మోహన్‌రావుకు దళిత సంఘాల కృతజ్ఞతలు



**ప్రజాపక్షం / నస్పూర్ :** మంచిర్యాల పట్టణంలో దివంగత నేత కాకా వెంకటస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంతెన జగన్‌మోహన్‌రావుకు దళిత సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత బహుజన రక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాశి సతీష్ కుమార్ మాట్లాడారు. దళిత జాతి ముద్దుబిడ్డ, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కాకా వెంకటస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తున్నా ఆవిష్కరణకు నోచుకోలేదన్నారు. పదవిలో లేకున్నా దళితులపై ఉన్న అపార గౌరవంతో ఈ నెల 20న జగన్‌మోహన్‌రావు విగ్రహం ముసుగు తొలగించి పాలాభిషేకం చేయడం అభినందనీయమన్నారు. దళితుల పక్షాన నిలబడే జగన్‌మోహన్‌రావు భవిష్యత్ కార్యాచరణకు దళిత సంఘాలన్నీ సంపూర్ణ మద్దతుగా ఉంటాయని స్పష్టం చేశారు. రక్షణ పొలిటికల్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సిరికొండ బోస్, దళిత నాయకులు వెంకటేష్, మాడుగుల మల్లేష్, సీపెల్లి సందీప్ కుమార్, లింగంపెల్లి సురేష్, సంగీత్ కుమార్, కళ్ళెపెల్లి రాజు పాల్గొన్నారు.

## టైగర్ జోన్ రద్దు దీక్షకు కొనసాగుతున్న సంఘీభావం



**ప్రజాపక్షం / జన్నారం :** టైగర్ జోన్ రద్దు చేయాలనే డిమాండ్‌తో శ్రీరాముల భూమచారి చేపట్టిన నిరవధిక దీక్ష బుధవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన చేపట్టిన దీక్షా శిబిరాన్ని పలు సంఘాల నాయకులు సందర్శించి పూర్తి మద్దతు ప్రకటించారు. టైగర్ జోన్ కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని ట్రాక్టర్ అసోసియేషన్, మాల మహానాడు ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికై భూమచారి చేస్తున్న ఈ న్యాయమైన పోరాటానికి తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి సర్పంచ్ పంజాల సురేష్ గౌడ్, ట్రాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు గట్టు బాపు, అల్లం సతీష్, బూరగడ్డ నరేష్, తోట నారాయణ, మాల మహానాడు నాయకులు జక్కు సురేష్, సంజీవ్, అక్కవత్తుల దేవయ్య, కోడి ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ టౌన్ :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జామా మసీదు నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ వివేకానంద చౌక్, గాంధీ చౌక్, అంబేడ్కర్ చౌక్, ఖదీమ్ మసీదు మీదుగా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. అనంతరం జామా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. జనకాపూర్‌లోని మస్జిదే యాసీన్ నుంచి కూడా పలు వీధుల గుండా శాంతి ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వ సందేశాన్ని అందించారని, ఆయన చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని మత పెద్దలు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఎండి అహ్మద్, సింగిల్ విండో చైర్మన్ అలీ బీన్ అహ్మద్, వార్డు సభ్యుడు గులాం జావిద్, ముస్లిం నాయకులు షబ్బీర్, సయ్యద్ జావిద్, శంషాద్ హుస్సేన్, సాజిద్, సయ్యద్ నిసార్, అమర్, తారీక్, ఇమ్రాన్, తాజ్, మహమ్మద్ జాఫర్ సాదిక్ హుస్సేన్, రైస్ అహ్మద్, ముబాషిర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గురుకుల విద్యార్థులు

### సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీం

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ టౌన్ :** హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఆసిఫాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీం తెలిపారు. కళాశాలకు చెందిన జాడి సాయికుమార్, సౌరబ్, అంజన్న, చాణక్య ఈ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు ఎస్‌వీపీ రాజేంద్రప్రసాద్, పిడి కోట యాదగిరి, పిఇటి ఎస్. ప్రసాద్, హౌస్ మాస్టర్ కోసరి మహేష్ చంద్ర, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.



## ఎంఇఒ తిరుపతిరెడ్డికి ఘన సన్మానం



**ప్రజాపక్షం / హాజీపూర్ :** ఉద్యోగ విరమణ పొందిన హాజీపూర్ మండల విద్యాధికారి (ఎంఇఒ) తిరుపతిరెడ్డికి మండల ఉపాధ్యాయులు బుధవారం రాపల్లిలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా వీడ్కోలు పలికారు. రాపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సఫ్దార్ అలీఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముల్కల్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయులకు నిరంతరం అందుబాటులో ఉంటూ మండలంలో విద్యాభివృద్ధికి తిరుపతిరెడ్డి విశేష సేవలందించారని వక్తలు కొనియాడారు. అనంతరం తిరుపతిరెడ్డిని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేషనపల్లి గ్రామానికి వైకుంఠ రథం,ఫ్రీజర్ బాక్స్ అందజేత

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,మాజీ జడ్‌పటిసి చొప్పరి సదానందం లకు గ్రామ ప్రజల కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేషనపల్లి గ్రామ ప్రజల చిరకాల అవసరాన్ని గుర్తించి,గ్రామానికి వైకుంఠ రథం,ఫ్రీజర్ బాక్స్ సౌకర్యాన్ని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అందించారు. అందుబాటులోకి తీసుకురావడంలో ప్రత్యేక చొరవ చూపిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం,మంత్రి శ్రీధర్ బాబుకి కేషనపల్లి గ్రామ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సదుపాయాల వల్ల గ్రామంలోని నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్‌టిపిసిలో హరియాలీ తీజ్ వేడుకలు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం ఎన్‌టిపిసి కాకతీయ ఫంక్షన్ హాల్‌లో హరియాలీ తీజ్ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత, డిఎంఎస్ సభ్యులు, టౌన్‌షిప్ కాలనీవాసులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో సంబరాలు నిర్వహించారు.

## ఉచిత హెల్త్ కార్డులు పంపిణీ

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మక్కాన్‌సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ కార్డులను ఎమ్మెల్యే సతిమణి, సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ బుధవారం పంపిణి చేశారు.స్థానిక శ్రీకాంత్ ఐ హాస్పటల్, సురేఖ హాస్పటల్, లైఫ్‌లైన్ హాస్పటల్‌లలో ఉచిత ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు పొందవచ్చాన్నారు. పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు మనాలి ఠాకూర్ తెలిపారు.

## వేదికపై వెలుగు.. చిందు బతుకులో ఇంకా చీకటే..!

(మొదటి పేజీ తరువాయి)

అందుకే చిందు వంటి అరుదైన జానపద కళారూపాలను కాపాడేందుకు సాధారణ సంక్షేమ పథకాలకు మించి ప్రత్యేక కార్యాచరణ అవసరం. రాష్ట్రవ్యాప్తంగా చిందు కళాకారులు, కళాబృందాల వివరాలతో సమగ్ర డేటాబేస్ రూపొందించాలి. పాఠశాలలు, కళాశాలల్లో చిందు ప్రదర్శనలకు అవకాశం కల్పించి, కొత్త తరానికి ఈ కళను పరిచయం చేయాలి. యువతకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలి. కళాకారుల సంఖ్య, సాధన, ప్రదర్శనకు వెచ్చించే సమయం, బృంద నిర్వహణ ఖర్చులను పరిగణనలోకి తీసుకుని ప్రదర్శన పారితోషికాన్ని కనీసం రూ.30 వేలకు పెంచాలి. అంతేకాకుండా ప్రతి బృందానికి సంవత్సరానికి నిర్దిష్ట సంఖ్యలో ప్రభుత్వ ప్రదర్శనలకు హామీ ఇవ్వాలి. చిందు యక్షగానం కేవలం ఒక కళారూపం కాదు.. అది తెలంగాణ పల్లె జీవన సంస్కృతిలో భాగం. తరతరాలుగా ఒక తరం నుంచి మరో తరానికి అందిన ఈ సంప్రదాయం భవిష్యత్తులోనూ కొనసాగాలంటే కొత్త వారసులు ఈ రంగంలోకి రావాలి. అందుకు కళాకారుడిగా జీవించడం గౌరవప్రదమైన ఉపాధి అనే నమ్మకం కలగాలి. వేదికపై కళాకారుడు వెలుగులో కనిపిస్తున్నంత మాత్రాన అతని జీవితం వెలుగులో ఉందని అనుకోవద్దు. తెర వెనుక అతని కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక అనిశ్చితిని కూడా చూడాలి. చిందు కళను బతికించాలంటే ముందుగా దాన్ని మోస్తున్న కళాకారుడి బతుకుకు భరోసా కల్పించాలి. కళకు చప్పట్లు మాత్రమే కాదు.. కళాకారుడికి జీవించే హక్కు, గౌరవప్రదమైన ఉపాధి, భవిష్యత్తుపై నమ్మకం కావాలి. వేదికపై వెలుగు ఆరిపోకముందే.. చిందు బతుకుల్లోనూ వెలుగు నింపాలి.

## నేటి ధర్నాను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఐక్య కార్యాచరణ కమిటీ(జే. ఏ.సి.) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నేడు తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని సి.పి. యస్.ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.పి.యస్.కృష్ణా రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే నిరసన కార్యక్రమానికి జిల్లాలోని అన్ని శాఖల సి.పి. యస్. ఉద్యోగులు తప్పని సరిగా రావాలని కోరారు. సి.పి. యస్ రద్దు,వేతన సవరణ,పెండింగ్ డి.ఏ.లు తదితర డిమాండ్ లను తక్షణమే నెరవేర్చాలని కోరారు.ఈ సందర్భంగా బద్దం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ పెన్షన్ ఇస్తామన్న ప్రభుత్వ హామీని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.వేతన సవరణ గడువు దాటి మూడు సంవత్సరాలు అయిందని,ఇంకా తాత్సారం చేయడం సబబు కాదని అన్నారు.ప్రతి ఒక్క ఉద్యోగి ఖచ్చితంగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## సామ్నే ఆవ్.... ఫోటో లేకే జావ్!

### పెళ్లి వేడుకలో అలరించిన రోబో

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** మండలంలోని చించోలి బిఆర్ఆర్ గార్డెన్ లో జరిగిన పెళ్లి వేడుకలో రోబో ఫోటోగ్రఫీ వినూత్నంగా అలరించింది. సామ్నే ఆవో ఫోటో లేకే జావ్ అనే విధంగా ఆ యొక్క రోబో ముందర నిలబడితే చాలు మన చిత్రాన్ని తీసి ఒకే నిమిషంలో మన చేతిలో పెడుతుంది. క్షైరం కొండ ఉదయ్, శిరీష వివాహానికి ప్రత్యేకంగా కరీంనగర్ నుండి నిర్వాహకులకు 30 వేల రూపాయలు చెల్లించి తెప్పించారు. దీంతో పెళ్లికి వచ్చిన మిత్రులు,బంధువులు ఆ యొక్క రోబో ముందర నిలబడి తమ ఛాయాచిత్రాలను తీసుకుని ఆనందించారు.

## బానర్ కొసరలో తీరిన తాగునీటి సమస్య

**ప్రజాపక్షం / వాంకిడి :** బంబార గ్రామపంచాయతీ పరిధిలోని బానర్ కొసర ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి బోరింగ్ పంపును అందుబాటులోకి తెచ్చినట్లు సర్పంచ్ బెండారే కృష్ణాజీ తెలిపారు. బానర్ కొసరలోని వరాతే మోహన్ ఇంటి వద్ద ఉన్న బోరింగ్‌కు కొత్తగా హెడ్, వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్‌లోని ఆరు డిఏలను విడుదల్యాండిల్ పైప్ బిగించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. గ్రామంలోని ప్రతి ప్రాంతంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ పేర్కొన్నారు. సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి దశలవారీగా శాశ్వత పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. బోరింగ్ పంపు అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## 90 శాతం ప్రజలకు చైతన్యం కలిగించడమే – జేఏసీ లక్ష్యం



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు సామాజిక రాజకీయ చైతన్యాన్ని కలిగించడమే జేఏసీ లక్ష్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న అన్నారు.బుధవారం మండల కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులకు విద్యావంతులకు అవగాహన సమావేశం నిర్వహించి, మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో బీసీ ఎస్సీ ఎస్టీలు సామాజికంగా చైతన్యం చేస్తున్నారని, ఈ పనిని గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లే క్రమంలో కమిటీలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యా వైద్యం ఉపాధి బీసీల రిజర్వేషన్ల రక్షణ హక్కుల కోసం బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఒక గొప్ప పోరాటాన్ని ప్రారంభించబోతుందని,రానున్న కాలంలో 10 శాతం లేని అగ్రకులాల రాజ్యాన్ని కూలగొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్, జిల్లా కార్యదర్శి కల్లూరు సుధాకర్,జిల్లా నాయకులు కుందూరు వినోద్,మేకల సింహం తదితరులు పాల్గొన్నారు.

**మండల కమిటీ ఎన్నిక :** బుధవారం మండల కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా బొడిగెల రాహుల్, ఉపాధ్యక్షులుగా అల్లాడి నరసయ్య,దోకూర్ భీమలింగం, జాదవ్ సుధర్ సింగ్, జంగం సాయన్న, ప్రధాన కార్యదర్శిగా రాథోడ్ సంతోష్, కార్యదర్శిగా శ్రీ గాదె గోవర్ధన్, ముద్రం దినేష్, కండెల అంజయ్య, చాట్ల శ్రీధర్, సోషల్ మీడియా ఇన్చార్జిగా కుందూరు వినోద్, గౌరవ సలహాదారులుగా కండెల రాము,పిల్లి సంతోష్,మేకల సింహం,సర్పంచ్ కునేరు భూమన్న, సర్పంచ్ ఆడే అంబాజీ,సామల వీరన్నలను ఎన్నుకున్నారు.

## రాష్ట్ర రైతు కూలీ సంఘం మహాసభలను జయప్రదం చేయాలి



**ప్రజా పక్షం /ఖానాపూర్ :** అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలు సెప్టెంబర్ 8, 9తేదీల్లో మంచిర్యాలలోని శ్రీనివాస గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనం ఆవరణలో మహాసభల సన్నాహక కార్యక్రమం నిర్వహించారు.మహాసభలకు రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మామిడాల భిక్షపతి అధ్యక్షత వహించనుండగా, ప్రముఖ రచయిత, విమర్శకులు కె.శ్రీనివాస్ ప్రారంభోపన్యాసం చేయనున్నారు. జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ వేములపల్లి వెంకట్రామయ్య ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు. అరుణోదయ కళాకారుల ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కార్యదర్శి ఎల్.ఆర్. ఉపాలి,సంయుక్త కార్యదర్శి గోగు శేఖర్, కోశాధికారి కుదుదుల రాజేశ్వర్,జిల్లా కమిటీ సభ్యుడు మానుక శ్రీనివాస్, నాయకులు గుట్ల ప్రసాద్, గోనె స్వామి, నాగవత్ రవి,తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జిల్లా కన్వీనర్‌గా బద్దం

**ప్రజాపక్షం/బోథ్ :** యువతకు సాధికారత అనే లక్ష్యంతో పనిచేస్తున్న విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ గా బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామానికి చెందిన బద్దం పురుషోత్తం రెడ్డి ని,ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ గా బోథ్ మండలంలోని కౌట బి గ్రామానికి చెందిన గొడిసెల రమణ గౌడ్ లను నియమిస్తూ విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్. పీ మురళి మనోహర్ ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా బద్దం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అనేది భారత ప్రభుత్వం గుర్తింపు పొందిన చారిటబుల్ ట్రస్ట్ అని, వికసిత్ భారత్ కోసం యువతకు సాధికారత అనే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. వికసిత్ భారత్ 2047 నిర్మాణంలో భాగస్వాములై యువతను సాధికారత వైపు నడిపించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సంస్థ బలోపేతంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలో విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ వికాసం పై కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన అన్నారు.ఈ సంస్థ ఆధ్వర్యంలో త్వరలో హైదారాబాద్ లో జాతీయ సమావేశాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. తమపై నమ్మకంతో ఈ గురుతర బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపకులు డాక్టర్ విశ్వనాథ్,ప్రొఫెసర్ గణేష్,రాజేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## బోర్దలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గురునులే మంగాజీ

**ప్రజాపక్షం / వాంకిడి:** పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్లు ఎంతో దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురునులే మంగాజీ పేర్కొన్నారు. వాంకిడి మండలం బోర్ద గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంట్లోకి మొహర్లే రేణుక, సంతోష్ దంపతుల గృహ ప్రవేశ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఇంటిని ప్రారంభించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బంబార సర్పంచ్ బెండారే కృష్ణాజీ, వాడై పండు, వాడై ఉమేష్, నికురే సంతోష్, మొహర్లే తిరుపతి, గురునులే ఆనంద్‌రావు, బెండారే మోతీరాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ల ఎదుట ఉద్యోగుల మహాధర్నా

### జెఏసి రాష్ట్ర నాయకుడు జాడి రాజన్న

**ప్రజాపక్షం / జన్నారం :** ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఈ నెల 27న జిల్లా కలెక్టరేట్ల ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు జెఏసి రాష్ట్ర నాయకుడు జాడి రాజన్న తెలిపారు. బుధవారం జన్నారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండో పిఆర్‌సిని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్‌లోని ఆరు డిఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ పునరుద్ధరించాలని, పెండింగ్ బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని కోరారు. జిఒ 25 రద్దు, ఈహెచ్ఎస్ సమగ్ర అమలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది క్రమబద్ధీకరణతో పాటు మొత్తం 64 సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన ఈ ధర్నాలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బాదావత్ ప్రకాష్ నాయక్, రామటెంకి శ్రీనివాస్, తుంగూరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణంలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** గౌస్ ఏ ఆజాం మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో బుధవారం మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గదర్శకాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు.ఆయన బాటలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. సమాజ సేవలో కూడా యువకులు తమ పాత్ర పోషించాలని పేర్కొన్నారు.అనంతరం మహమ్మద్ ప్రవక్తను స్మరించుకుంటూ ఆయన నిజ జీవితంలో పాటించిన సూత్రాలు ఆచరణలపై శ్లోకాలు, గీతాలు ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరము అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.మౌలాన అన్వర్ పాషా ఖాద్రి, కౌన్సిలర్ షేక్ ఫిరోజ్,మాజీ కౌన్సిలర్ అన్వర్ భాయ్, గౌస్ ఏ ఆజాం మీలాద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అబ్రార్ ఖాద్రి, ఉపాధ్యక్షులు మొహమ్మద్ లతీఫ్,ప్రధాన కార్యదర్శి ఇసాక్ అలీ ఖాద్రి,సహాయ కార్యదర్శి షేక్ రహ్మత్, కోశాధికారి ఇర్ఫాన్ ఉద్దీన్, జావీద్,మిన్హ రజా,ఆజాం రజా,గౌస్,ముషర్రఫ్,అవైస్, అయాన్ ,అక్బర్, సల్మాన్, మిన్హాజ్, సలీం, శారీక్, ఇంతియాజ్, ముజ్జు, ముబాషీర్, అమీన్ బాబా,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్ మిలాదున్ నబీ జులూస్

**ప్రజాపక్షం/తానూర్ :**ఈద్ మిలాదున్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని జవుల(బి) గ్రామంలో జష్నే ఈద్ మిలాదున్ నబీ జులూస్‌ను ఘనంగా నిర్వహించారు. మత సామరస్యం,శాంతి, సోదరభావాన్ని చాటుతూ ముస్లిం సోదరుల తో గ్రామస్తులు,అధికారులు,కలిసి పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని మసీదు నుంచి ప్రారంభమైన జులూస్ ప్రధాన వీధుల గుండా సాగి, ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్ఐ షేక్ జుబేర్,పోలీస్ బందోబస్తు నిర్వహించారు.ఈ సందర్భంగా మసీద్ కమిటీ సభ్యులు, పోలీసు అధికారులకు, శాలువులతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ అన్వర్,ఉపాధ్యక్షుడు ఆరిఫ్, ఖదీర్,మాజీ ఎంపీటీసీ నాగరావు,షేక్ సాజిద్, శాదుల్, పంచాయతీ సభ్యులు లోకండే నాగరావు, బషీర్, యాసిన్, రఫీక్,మాధవ్ రావ్ గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యోగా పోటీల నుండి రాష్ట్ర స్థాయికి తానూర్ విద్యార్థులు ఎంపిక

**ప్రజాపక్షం/తానూర్ :**భైంసాలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఒలింపియాడ్ యోగా పోటీలలో తానూర్ పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు పి. అమృత్ 9వ తరగతి ఎస్. గోవింద్ 8వ తరగతి ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాలోడ్ సాయిబాబు, యోగ ఉపాధ్యాయుడు పోతన్న, ఉపాధ్యాయ బృందం మరియు తోటి విద్యార్థులు అభినందించారు.రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

### భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహల్కర్

**ప్రజాపక్షం / వాంకిడి :** మానవ సేవకే జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు మదర్ థెరిస్సా అని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహల్కర్ పేర్కొన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో మదర్ థెరిస్సా 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేదలు, అనాథలు, అనారోగ్యంతో బాధపడేవారికి నిస్వార్థ సేవలందించిన థెరిస్సా ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయురాలని కొనియాడారు. మానవ సేవే మాధవ సేవగా జీవించిన ఆమె మార్గం అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఐ జిల్లా అధ్యక్షుడు దుర్గం శ్యామ్‌రావు, సమాజ అధ్యక్షుడు రాజేశ్వర్ ఉప్రే, శ్యామ్‌రావు లహిజె దుర్గే, బౌద్ధ ఉపాసకులు ప్రకాష్ ఉప్రే, డొంగ్రీ భిక్షపతి, మహల్కర్ అరుణ్, జాడే మారుతి, ఇంద్రజిత్ ఉప్రే, భీమ్‌రావు, వెనకటి జాడే, తిరుపతి, సుదర్శన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజి సమస్య పరిష్కరించాలి

ప్రజాపక్షం/ములుగు : ములుగు పట్టణంలోని శ్రీ మంజునాథపురం కృష్ణకాలనీ 15వ వార్డులో నెలకొన్న తక్కువ వోల్టేజీ విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు. ఈ మేరకు వార్డు కౌన్సిలర్ గంద్రకోట వాణికుమార్‌తో కలిసి కాలనీవాసులు స్థానిక విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో కొంతకాలంగా విద్యుత్ సరఫరా తక్కువ వొల్టేజి జరుగుతండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంపలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్కువ వోల్టేజి కారణంగా ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, టివిలు తదితర విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని, పలుమార్లు షార్ట్ సర్క్యూట్‌తో పరికరాలు కాలిపోయి ఆస్తి నష్టం సంభవిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో విద్యుత్ సమస్య మరింత ఇబ్బందికరంగా మారుతోందని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకొని కాలనీకి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని కోరారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించకపోతే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మాట్ల సంపత్, గంద్రకోట కుమార్, చుంచు రమేష్, నాగేశ్వరరావు, సుధాకర్, శంకర్, కుమార్, సంపత్, ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

## యశోదలో ఎక్మో అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ సేవలు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్: తీవ్రమైన గుండె లేదా ఊపిరితిత్తుల వైఫల్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషేంట్ల కోసం సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ అడ్వాన్స్‌డ్ ఎక్స్ ట్రా ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ ఎక్మో సపోర్ట్‌ను అందిస్తోంది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ సాధారణ చికిత్సలు సరిపోనప్పుడు, గుండె, ఊపిరితిత్తుల పనితీరుకు తాత్కాలికంగా మద్దతు ఇచ్చే ఒక అత్యాధునిక లైఫ్ సపోర్ట్ విధానమే ఈ ఎక్మో అని తెలిపారు. ఈ సాంకేతికత రక్తాన్ని ఆక్సిజనేట్ చేస్తుంది రక్తంలో ఆక్సిజన్నింపుతుందని, కార్బన్ డయాక్సైడ్‌ను తొలగిస్తుందని, రక్తాన్ని తిరిగి శరీరంలోకి పంపింగ్ చేస్తుందని, తద్వారా ముఖ్యమైన అవయవాలు తిరిగి కోలుకోవడానికి తగిన సమయం లభిస్తుందని తెలిపారు. తీవ్రమైన శ్వాసకోశ వైఫల్యం, కార్డియోజెనిక్ షాక్, కార్డియాక్ అరెస్ట్, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఇతర గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న పేషేంట్లకు, వారి పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత ఎక్మోను పరిగణనలోకి తీసుకుంటారని, పేషేంట్ వైద్య అవసరాలను బట్టి, వీనోవీనస్ ఎక్మో ప్రధానంగా తీవ్రమైన ఊపిరితిత్తుల వైఫల్యానికి సపోర్ట్ ఇస్తుందని తెలిపారు. అదేవిధంగా, వీనోఆర్టీరియల్ ఎక్మో గుండె, ఊపిరితిత్తుల పనితీరు రెండింటికీ మద్దతునిస్తుందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషేంట్లు కోలుకోవడానికి, అవయవ మార్పిడి చేయడానికి లేదా ఖచ్చితమైన చికిత్స అందించడానికి ఒక వారధిలా కూడా ఎక్మోను ఉపయోగించవచ్చునని చెప్పారు. ఎక్మో చికిత్స విజయవంతం కావాలంటే కేవలం టెక్నాలజీ ఉపయోగపడుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ డైరెక్టర్ సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా పోస్టుల భర్తీ



ప్రజాపక్షం/గూడూరు: ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాల ప్రభుత్వ జీవోలను విస్మరిస్తూ శిశు సంక్షేమ శాఖలో టీచర్ ఆయా పోస్టులకు జనరల్ కేటగిరీలో నోటిఫికేషన్ ఇవ్వడంపై ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న గూడూరు సీడీపివో జిల్లా సంక్షేమ అధికారులపై జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో తక్షణమే చర్యలు తీసపుకుని సస్పెండ్ చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పడిగే నాగేశ్వరరావు దొర డిమాండ్ చేశారు.బుధవారం గూడూరు మండలంలోని కొమరం భీం సెంటర్‌లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు దొర మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాలు గ్రామాల్లో శిశు సంక్షేమ శాఖలోని టిచర్ ఆయా పోస్టులను ఏజెన్సీ ఆదివాసీలకు కేటాయించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా జనరల్ కేటగిరీలో నోటాఫికేషన్లు జారీ చేయడం అన్యాయమన్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి నిబంధనలను అమలు చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాలు ప్రభుత్వ ఉత్తర్వులకు విఘూతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన సృష్టం చేశారు. తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారం కోసం ఆందోళనలు చేపడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 7 నభారీ ముట్టడి ఆదివాసీ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 7న చేపట్టునున్న ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నాగేశ్వరరావు దొర పిలుపునిచ్చారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను పరిరక్షించేందుకు ఉన్న చట్టాలు జీవోలను కచ్చితంగా అమలు చేయాలని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సునిల్ మండల ఉపాధ్యక్షుడు మల్లేష్ పడిగే ప్రభాకర్ పడిగే వెంకన్న జోగ సారంగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం రద్దుచేయాలి

ప్రజాపక్షం/ములుగుః అధునాతన టెక్నాలజీ పేరుతో అల్పాహారం పథకాన్ని సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం ద్వారా స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోకన్వీనర్ జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. ఈ విధానం అమలైతే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 54,200 మంది వంట కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందుతుందనే వాదనలో వాస్తవం లేదన్నారు. ఒక ప్రాంతంలో వందలాది పాఠశాలలకు వంటలు తయారు చేసి టిఫిన్ బాక్సుల్లో తరలించడం వలన ఆహారం నాణ్యత, వేడితనం ఎలా ఉంటాయని ప్రశ్నించారు. పాఠశాలల్లోనే వంట తయారు చేసి విద్యార్థులకు అందించడం ద్వారా నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు స్థానిక వంట కార్మికులకు ఉపాధి కల్పించవచ్చని పేర్కొన్నారు.

2004లోనే దేశ అత్యున్నత న్యాయస్థానం సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని కాకుండా ఆయా పాఠశాలల్లోనే వంటలు తయారు చేసి విద్యార్థులకు అందించే విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వాలకు సూచించిందని రవీందర్ గుర్తు చేశారు. విద్యా వ్యవస్థను లాభనష్టాల కోణంలో కాకుండా సేవాభావంతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, అల్పాహారం పథకాన్ని కూడా వంట కార్మికులతోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2023...24 సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి వంట కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

## 'సర్' రెండో దశ సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మద్దులపల్లి గ్రామంలో సర్ ప్రక్రియ పూర్తయిన సంధర్భంగా రెండో దశ ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలకు పలు సూచనలు చేసారు.మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరిత ముఖ్య అతిథిగా హాజరు కాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిఎల్ఎలు పాల్గొని ఓటర్ల జాబితా సవరణకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ..గ్రామంలో సర్ రెండో దశ సవరణ ప్రక్రియను కూడ విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఓటరు జాబితాలో మార్పులు,చేర్పులు సవరణ కోసం ఫారం8,కొత్త ఓటరు నమోదుకు ఫారం6ను పూర్తి చేసి సంబంధిత బిఎల్ఓలకు అందజేయాలని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎలు బాధ్యతగా పనిచేయాలని అశోక్ దిశానిర్దేశం చేసారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి,క్లస్టర్ ఇంచార్జి మేంగని అశోక్,బిఎల్ఏ సురేందర్,స్థానిక నాయకులు సమ్మయ్య, దుర్గయ్య, మండల కాంగ్రెస్ నాయకులు మోతె సాంబయ్య,బుర్రి శివ రాజు తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడికి సర్పంచ్ సరిత సన్మానం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన కట్కం అశోక్‌ను మద్దులపల్లి సర్పంచ్ సరిత తన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడి బాధ్యతలు స్వీకరించిన అశోక్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందించి భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పరామర్శ: ఆర్థిక సాయం

ప్రజాపక్షం/మంగపేట : మండలంలో మల్లూరు గ్రామనికి చెందిన పాయం లక్ష్మయ్య గుండెబోయిన రాములమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా బిఆర్ఎస్ పార్టీ నాయకులతో విషయం తెలుసుకున్న శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్, గ్రామ బిఆర్ఎస్ నాయకులని పంపించి మృతుల కుటుంబ సభ్యులను ఫోన్లలో పరామర్శించి వారికీ మనోధైర్యం చెప్పి మాజీ గ్రామ అధ్యక్షులు ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా ఒక్కరికి నాలుగు వేలు మరిక్కరికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మల్లూరు మాజీ గ్రామ అధ్యక్షులు సోయం ఈశ్వర్, నిమ్మగూడెం మాజీ అధ్యక్షులు కొమరం పుల్లారావు,ఎండీ.అజ్జు పాషా, నన్నెబోయిన కుమార్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## గూడూరులో ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/గూడూరు : మహబూబాబాద్ జిల్లా గూడరు మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జ్ కొమ్ము నాగరాజ్ మాదిగ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఆర్‌పిఎస్ ఎంఎస్పీ జిల్లా ఇంచార్జ్ జన్ను ధినేష్ మాదిగ మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధన కోసం సంస్థ బలోపేతం అవసరమని పేర్కోన్నారు. సెప్టెంబర్ 9న నిర్వహించనున్న నూతన మండల కమిటీల జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా గూడూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీకీ అధ్యక్షుడిగా మందుల ప్రవీణ్ మాదిగను అధికార ప్రతినిధిగా కందిక రాజ్‌కుమార్ మాదిగను ఎకగ్రీవంగా ఎన్నుకున్నా రు.నూతనంగా ఎన్నికకైన నాయకులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేసి మండల స్థాయిలో సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఎంఎస్పీ జిల్లా కన్వీనర్ భిక్షపతి మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు గుగ్గీళ్ల నరసింహా , హెచ్ మనోజ్ మాదిగ, బాసికాల విజయకాంత్ మాదిగ, బాసికాల సిద్దు మాదిగ, బాసికాల రామ్‌చరణ్ మాదిగ పాల్గొన్నారు.

## ఎబిసి ఫ్యామిలీ సెలూన్‌ను ప్రారంభించిన ఎంపి కావ్య

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : బాలసముద్రంలోని ఏబీసీ ఫ్యామిలీ సెలూన్ నూతన బ్రాంచ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సెలూన్‌ను సందర్శించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్‌లను అభినందించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ నూతనంగా ప్రారంభమైన ఏబీసీ ఫ్యామిలీ సెలూన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఎంపీ పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ బ్రాంచ్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.స్థానికంగా నూతన వ్యాపారాలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. ఏబీసీ ఫ్యామిలీ సెలూన్ నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్ మరింత అభివృద్ధి సాధించాలని ఎంపీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సెలూన్ సిబ్బంది, నిర్వాహకుల కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో మేక పిల్లలు మృతి

### కుక్కల బెడద తప్పించాలి.. యాదవ సంఘం



ప్రజాపక్షం/నడికూడ : నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామంలో వీధి కుక్కలు కరవడంతో తోట్ల మల్లయ్యకు చేందిన రేండు మేక పిల్లల మృతి చెందడం చెందాయని వాటి విలువ పది వేలు ఉంటుందని ఇంతకు ముందు కూడా కొనుపుల రాజయ్య, కొనుపుల కట్టయ్యకు చెదిన గొర్రెలు కుక్కలు దాడిలో ఐదు గొర్రెలు మృతి చెందాయన్నారు.

## మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడిగా నాగరాజు

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కాంగ్రెస్ సెల్ అధ్యక్షునిగా ఇనుముల నాగరాజును నియమించినట్లు జనగామ డీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ వేముల మల్లేశం తెలిపారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచే స్తానన్నారు.